ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలం

'కాసాని'కి ఓటు.. బీసీల విజయానికి తొలిమెట్టు

బీసీల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాన్ని నిజం చేద్దామంటున్న బీసీ సంఘాలు

కాంగ్రెస్‌కు విభజించడం, పాలించడం అలవాటైందని బీసీ సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే బీసీలు అణచివేతతోపాటు అభివృద్ధిలో వెనుకబాటుకు గురవుతామని హెచ్చరిస్తున్నారు. బీసీకి చెందిన వ్యక్తి పార్లమెంటులో ఉంటేనే నిధులు, విధుల గురించి పోరాటం చేసే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. ఇప్పటివరకు రాని అవకాశం చేవెళ్లలో బీసీలకు వచ్చిందని, బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందామని స్పష్టం చేస్తున్నారు. బీసీల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాన్ని కాసాని గెలుపుతోనే నిజం చేద్దామని పిలుపునిస్తున్నారు. కాసానికి వేసే ప్రతి ఓటు బీసీల విజయానికి తొలిమెట్టుగా భావించాలని, కాసాని గెలిస్తే పార్లమెంటులో బీసీల ప్రాతినిధ్యం కూడా పెరుగుతుందని వివరిస్తున్నారు. బీసీల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి రావాలని, బీసీల పట్ల చులకన భావంతో మాట్లాడుతున్న నేతల నోళ్లకు చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల ఫలితంతో తాళం వేయాలని కోరుతున్నారు. **– రంగారెడ్డి, మే 7 (నమస్తే తెలంగాణ)**

అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒదులుకోం

మన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు బీఆర్‌ఎస్ అవకాశం కల్పించింది. ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒదులుకోం. అగ్రవర్ణాల రాజకీయ నాయకులను గతంలో గెలిపించుకుంటే వారి వల్ల బీసీలకు ఎలాంటి లాభం జరుగలేదు. కాసానికి ఓటు వేసి భారీ మెజార్టీ అందించి బీసీల సత్తా చాటుదాం. బీసీ నేతను గెలిపించుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రావు.

- గొల్ల గోరెప్ప, హాజీపూర్, యాలాల మండలం

చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యత చాటుతాం

మన బీసీల గొంతుకను లోక్‌సభలో వినిపిద్దాం. ఈ గొప్ప అవకాశాన్ని చేజార్చుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. బీసీలకు బీఆర్‌ఎస్ అవకాశం కల్పించింది. బీసీలు ఏకం కావాల్సిన సమయం వచ్చింది. బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. రాజకీయాలను అందరం పక్కన పెట్టి పార్టీల కతీతంగా కాసాని గెలుపునకు కృషి చేద్దాం.

- ఈడిగి నర్సింహులు, హాజీపూర్, యాలాల మండలం

బీసీ నేతను గెలిపించుకుందాం

బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మంచి పట్టున్న నేత. జడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీగా పనిచేసిన నాయకుడు కాసానికి బీఆర్‌ఎస్ అధినేత చేవెళ్ల ఎంపీ టికెట్ కేటాయించడం గొప్ప పరిణామం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలందరం ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- శేరిగూడెం వెంకటయ్య, నాగరకుంట(షాబాద్)

బీఆర్‌ఎస్ జెండా ఎగురవేయాలి

చేవెళ్ల గడ్డపై ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగురవేసేందుకు అందరూ కృషి చేయాలి. గతంలో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఎంపీలుగా గెలిచిన ఇద్దరు నాయకులు సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్, బీజేపీల్లో చేరారు. బీసీ నేత కాసానికి ఎంపీ అభ్యర్థిగా కేసీఆర్ అవకాశం కల్పించారు. బీసీ సోదరులంతా ఒకసారి ఆలోచించి, జ్ఞానేశ్వర్‌ను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- సాయికిరణ్‌గౌడ్, చందనవెల్లి(షాబాద్)

పేదలకు, ఉన్నతులకు మధ్య యుద్ధం

సమాజంలో నెలకొన్న అసమానతలు పూర్తిగా సమసిపోవాలని పోరాడుతున్నా. ఇంకా కొందరు వాటిని కొనసాగించి రాజకీయ లాభం పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. జనాభాలో తగు సంఖ్య ఉన్నప్పటికీ ఇప్పటికీ బీసీ వర్గాలు ప్రధానంగా రాజకీయంగా వెనుకబాటులోనే ఉంటున్నారు. ఈ వర్గాన్ని గుర్తించి చేవెళ్ల ఎంపీ స్థానాన్ని బీసీ బిడ్డకు ఇచ్చి కేసీఆర్ వారి పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. **- పద్మ ముదిరాజ్, ఎల్లమ్మబండ**

నిలబడతాం.. నిలబెట్టుకుంటాం..

ఏండ్ల తరబడి రాజకీయ నేతలకు ఓటు బ్యాంకుగానే తప్ప వెనుకబడిన వర్గాలు వారి కంటికి కనబడే పరిస్థితి లేదు. అందుకు మా వర్గానికి చెందిన కాసానికి చేవెళ్ల ఎంపీ స్థానాన్ని ఇచ్చిన బీఆర్‌ఎస్‌కు మేం కృతజ్ఞతలు తెలుపుతున్నాం. బీసీ బిడ్డలంతా ఈ ఎన్నికల్లో ఐక్యంగా నిలబడమే కాకుండా మా అభ్యర్థిని విజయ తీరాలపై నిలబెట్టుకుంటాం. **- వెన్నెల ముదిరాజ్, ప్రశాంత్‌నగర్**

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

బీసీలు చైతన్యం చాటే సమయం ఆసన్నమైంది. ఓట్లు మావే, గెలుపు మనదే. రాష్ట్రంలో 96 కులాలను ఏకతాటిపైకి తెచ్చిన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్. బీసీల గళం పార్లమెంట్‌లో వినిపించాలంటే జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరమున్నది. కాంగ్రెస్ శ్రేణులు అహంకారపూరితంగా చేస్తున్న వ్యాఖ్యలకు మన ఐక్యతే చెంపపెట్టు కావాలి. **- పబ్బు శేఖర్**

కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

బీఆర్‌ఎస్ నాయకులు పోటీ చేస్తున్న ప్రతి చోట పార్టీలకు అతీతంగా వారిని గెలిపించుకుందాం. బీసీలను అవమానపర్చేలా మాట్లాడుతున్న అగ్రవర్గ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి. బీసీలోని 96 కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజ్యాధికారం వైపు నడవాలి. మన ఓట్లు మనకే అనే నినాదంతో ముందుకెళ్లాలి. జ్ఞానేశ్వర్‌కు కేసీఆర్ టికెట్ ఇవ్వడం సంతోషించదగ్గ విషయం.

- కానుగుల బాలుశ్రీ

బీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం

ఏన్నో ఏండ్లుగా బీసీలను ఓట్లు కాసే చెట్లుగా మార్చుకున్నారు తప్ప బీసీలకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు. ఇప్పుడు బీసీల్లో చైతన్యం వచ్చింది. మన ఓట్లు మనమే వేసుకుందాం. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే కాసాని ఎంపీగా గెలవాల్సిందే. కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేదిలేదు. **- శ్రీనివాస్, మోమిన్‌కలాన్, ధారూరు మండలం**

బీసీ బిడ్డను పార్లమెంటుకు పంపిద్దాం

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకుడు, బీఆర్‌ఎస్ పార్టీ బలపరచిన చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్లమెంటుకు పంపిద్దాం. అగ్రవర్గాలు బడుగు బలహీన వర్గాలను అణగదొక్కుతూ రాజకీయాల్లో అవకాశం కల్పించడంలేదు. బీసీల ఓట్లతో ఎంతో మంది రాజ్యాధికారం చేపట్టారు. బరిలో నిలుచున్న జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. **- పెంటయ్య, మోమిన్‌కలాన్, ధారూరు మండలం**

చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం

బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషిచేసిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అఖండ మెజార్టీతో చేవెళ్ల గడ్డపై గెలిపించుకుంటాం. ఇన్నాళ్లు అగ్రవర్గాలకు చెందిన నాయకులకే అన్ని రాజకీయ పార్టీలు టికెట్‌ను కేటాయించి బీసీలను బానిసల్లా అణగదొక్కారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో మొదటిసారి బీసీ నేత జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇచ్చారు.

-షేక్ ముక్తార్ పాషా

సవాల్‌గా తీసుకోవాలి

బీసీల ఐక్యతకు చేవెళ్ల పార్లమెంటు సీటును ఓ సవాల్‌గా ప్రతి బీసీ నాయకుడు, ప్రజలు తీసుకోవాలి. అందరూ కలిసికట్టుగా మన ఐక్యతను చాటుకుని ఓ బీసీ నేతను పార్లమెంటుకు పంపితే మన సమస్యలపై అక్కడ గొంతెత్తే అవకాశం ఉంటుంది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు సైతం అంతర్గతంగా ఆలోచించి కాసానిని గెలిపించుకునేందుకు ఏకతాటిపైకి రావాలి.

- బుద్దోలు శ్రీరాములు కురుమ, మణికొండ

కాసానికి అవకాశం కల్పించడం సరైనదే.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పుడే కాసాని జ్ఞానేశ్వర్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. 30 సంవత్సరాల క్రితం 96 కులాలను ఏకంచేసి రాజకీయ చైతన్యం కల్పించారు. కాసాని చైర్మన్‌గా ఉండి వేసిన ఫార్మేషన్ రోడ్లు నేటికీ ఈ ప్రాంతంలో దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం చేవెళ్ల ఎంపీ స్థానానికి కాసానికి కేసీఆర్ అవకాశం కల్పించడం సరైనదే.

- సతీశ్, పూడూరు

బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు

బీఆర్‌ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోయింది. ప్రస్తుతం రైతులు, యువకులు, వృద్ధులు కాంగ్రెస్, బీజేపీలను నమ్మడం లేదు. గతంలో బీసీలకు న్యాయం చేయాలనే సంకల్పంతో పేదల సంక్షేమమే ధ్యేయంగా జ్ఞానేశ్వర్ పనిచేశారు. కాసాని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోనే మంచి పేరున్న నాయకుడు.

- మధుసూదన్, పూడూరు

ఐక్యంగా పనిచేద్దాం.. రాగిడిని గెలిపిద్దాం

ముఖ్యకార్యకర్తల సమావేశాల్లో ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు పిలుపు

జగద్గిరిగుట్ట ముఖ్యనేతల సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

జగద్గిరిగుట్ట/దుండిగల్/అల్లాపూర్/బాలానగర్, మే7: ఢిల్లీలో తెలంగాణా వాణి బలంగా వినిపించేందుకు ఐక్యతతో పనిచేద్దామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ సర్కిళ్ల పరిధిలోని డివిజన్లలో మంగళవారం బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తల సమావేశాల్లో అతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంటరీ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. కాంగ్రెస్, బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను వివరించాలని సూచించారు.

❖ జగద్గిరిగుట్టలో.. కార్పొరేటర్ కార్యాలయంలో సమావేశమై పదేండ్లలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమానికి తోడు రాగిడిని గెలిపిస్తే జరిగే మంచిని ప్రజలకు వివరించాలని సూచించారు. కార్పొరేటర్ జగన్, వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణుయాదవ్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్ పాల్గొన్నారు.

రంగారెడ్డినగర్ లో ..

సమస్యలపై పోరాడి సాధించుకునే బీఆర్‌ఎస్‌కే ప్రజలు మద్దతు పలికేలా ప్రచారం చేయాలని సూచించారు. కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఎర్వశంకరయ్య, సోమేశ్‌యాదవ్, నేతలు పాల్గొన్నారు.

ఐడీపీఎల్‌లో...

చింతల్ డివిజన్‌కు చెందిన నేతలతో ఐడీపీఎల్ చౌరస్తా సమీపం వైఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో నాలుగునెలల కాంగ్రెస్, కేంద్రంలో పదేండ్ల బీజేపీ పాలనలో జరిగిన దోపిడీ, ప్రజాసమస్యలను ప్రచారం చేయాలని దిశానిర్దేశం చేశారు. డివిజన్ అధ్యక్షుడు మహ్మద్‌రఫీ, నేతలు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ డివిజన్‌లో...

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో గులాబి జెండా ఎగిరేలా పనిచేయాలని నేతలకు సూచించారు.ప్రతిఒక్కరికీ చేరువయ్యేలా ఇంటింటి ప్రచారం సాగించాలన్నారు. మాజీ కార్పొరేటర్ గౌరీశ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సోమేశ్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

– టీఎస్ఐఐసీ కాలనీ కమ్యూనిటీహాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతి ఓటరునూ కలుస్తూ ప్రచారం ముమ్మరం చేయాలని సూచించారు. ప్రజాబలాన్ని ఓట్లుగా మార్చి భారీ మమెజార్టీ సాధించేలా పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నేతలు పాల్గొన్నారు.

❖ గాజులరామారం డివిజన్.. ఎండమూరి లేఅవుట్‌లో ప్రజాభిమానానికి తోడు భారీ మెజార్టీ ధ్యేయంగా పనిచేస్తే గెలుపు సులువు అవుతుందని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దిశానిర్దేశం చేశారు. ప్రజలకు చేరువయ్యేలా ప్రచారంలో తీసుకోవాల్సిన విధానాలు తెలియజేశారు. డివిజన్ ప్రెసిడెంట్ విజయరాంరెడ్డి, సీనియర్ నేతలు కరస్తూ రాబాలరాజ్ పాల్గొన్నారు.

❖ సుభాష్‌నగర్‌లో..రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్ హేమలతాసురేశ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, డా.హుసేన్, నేతలు పాల్గొన్నారు.

❖ దుండిగల్ : ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే నాయకుడు, బీఆర్‌ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ (129) కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. రాగిడికి మద్దతుగా డివిజన్ పరిధిలోని వేమారెడ్డినగర్, శ్రీకృష్ణానగర్‌లలో స్థానిక నేతలు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నేతలు సుధాకర్‌రెడ్డి, కలీం, బషీరుద్దిన్, మహిళా నేతలు, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివగుప్తా పాల్గొన్నారు.

❖ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్(ఎన్‌ఎంసీ) పరిధిలోని 8వ డివిజన్ పరిధిలోని ఈశ్వర్ విల్లాస్‌లో ఎన్‌ఎంసీ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. శివ, ప్రవీణ్, చరణ్, ఉమాశంకర్, సందీప్, సాయి పాల్గొన్నారు.

❖ అల్లాపూర్:మల్కాజిగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీ తో గెలుపొందడం ఖాయమని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహాబేగం ధీమా వ్యక్తం చేశారు. డివిజన్ పరిధి రాజీవ్‌నగర్, డి బ్లాక్, ఈ బ్లాక్‌లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థికి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ బీఆర్‌ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు.

❖ బాలానగర్ : మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయంఖాయమని ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని నాగిరెడ్డికాలనీ, శంకర్ ఎన్‌క్లేవ్, నారాయణపురి కాలనీలలో పర్యటించి కాలనీవాసులతో చర్చించి కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

❖ బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. మంగళవారం డివిజన్ పరిధిలోని శ్రీశ్రీనగర్, రాజీవ్‌గాంధీనగర్, ఎన్టీఆర్‌నగర్, ఇందిరానగర్‌లలో ఇంటింటి ప్రచారం చేసి కరపత్రాలు అందజేసి కారుగుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపాంచాలని కోరారు. ఫతేనగర్ డివిజన్ డివిజన్ పరిధిలోని ప్రభాకర్‌రెడ్డినగర్, జింకలవాడ, సమతానగర్ బస్తీల్లో కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూకట్‌పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కేపీహెచ్‌బీకాలనీలో డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ దవాఖాన వద్ద బాధితుల ఆందోళన

కుత్బుల్లాపూర్, మే 7 : ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం ఎక్కువగా బిల్లు వేశారని మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. కామారెడ్డిజిల్లా ఎల్లారెడ్డిపేట కు చెందిన జగదీశ్ అనే వ్యక్తి ఈనెల 2వ తేదీన పంది అడ్డురాగా బైక్ పైనుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. కుత్బుల్లాపూర్ అంగడిపేటలోని వెల్‌నెస్ దవాఖానలో చేర్పించారు. చికిత్సకోసం రూ. 3.36లక్షలు చెల్లించారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ జగదీశ్ మంగళవారం చనిపోయాడు. మరో రూ1.50లక్షలు కడితేనే శవాన్ని అప్పగిస్తామనడంతో మృతుడి బంధువులు ఆందోళనకు దిగారు. ఈమేరకు సమాచారం అందుకున్న పోలీసులు యాజమాన్యం, ఆందోళనకారులతో చర్చించారు. అదనంగా రూ.80వేలు చెల్లించేలా ఇరువర్గాలు ఒప్పుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.

పేదలకు భరోసా సీఎం సహాయనిధి

సీఎం సహాయనిధి మంజూరు పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, మే 7: పేదల ఆరోగ్యానికి భరోసాగా సీఎం సహాయనిధి పథకం ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. పేదరికంతో ఏ వ్యక్తి వైద్యానికి దూరం కాకుండా పథకం సాయంతో కార్పొరేట్ దవాఖానల్లో ఉచిత వైద్యం పొందవచ్చన్నారు. నియోజకవర్గంలోని గచ్చిబౌలి, వివేకానందనగర్ డివిజన్‌లకు చెందిన సొహైల్, రామ సుబ్బమ్మలకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయనిధి కింద రూ. 2.20 లక్షల ఆర్థిక సాయం నిధుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే గాంధీ మంగళవారం తన నివాసంలో బాధిత కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కాశీనాథ్, సాంబశివరావు, శ్రీనివాస్, నవాజ్, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

సచిన్(ఫైల్)

దుండిగల్, మే7: అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం డివిజన్ పరిధిలోని హెచ్‌ఏఎల్ కాలనీ, ఆదర్శనగర్‌కు చెందిన దేవదుర్గం మనోహర్ కొడుకు సచిన్ (26) బేగంపేట్‌లోని మాగెల్లన్ క్లోయిడ్ అనే కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. అదే కార్యాలయంలో పనిచేస్తున్న ఖమ్మంకు చెందిన ఓ యువతితో ప్రేమలో పడ్డాడు. ఈ నేపథ్యంలో ఈనెల 5వ తేదీన రాత్రి సచిన్ ఆ యువతి పెండ్లి విషయమై వాదులాడుకున్నారు. అనంతరం రోజు మాదిరిగానే ఈనెల 6న ఉదయం 9 గంటలకు ఇంట్లో నుంచి కార్యాలయానికి వెళ్లిన అతడు తిరిగి ఇంటికి చేరుకోలేదు. అదే సమయంలో సచిన్ ఫోన్‌సైతం స్విచ్ఛాఫ్ వస్తుండటంతో ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు సచిన్ ఆచూకీ కోసం అతడి మిత్రుడు రజాక్‌ను అడుగగా యువతితో ప్రేమలో ఉన్న విషయం తెలిసింది. అయితే ఈ నెల 6న సచిన్ స్నేహితురాలు వర్నిక మనోహర్‌కు ఫోన్ చేసి సచిన్ ప్రేమికురాలు హేమ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలోనే సచిన్ సోమవారం రాత్రి పొద్దుపోతున్నప్పటికీ ఇంటికి రాకపోవడంతో అనుమానించిన మనోహర్ కుటుంబీకులు మంగళవారం తెల్లవారుజామున పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే తన ప్రేమికురాలు మరణించిందన్న విషయాన్ని జీర్ణించుకోలేని సచిన్ ఇంటి నుంచి వెళ్లాడా…?లేక మరేమైనా జరిగి ఉంటుందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ప్రగతినగర్‌లో అల్లూరి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న అల్లూరి అభిమానులు

అల్లూరికి ఘన నివాళి

మియాపూర్/దుండిగల్/జీడిమెట్ల, మే 7: స్వాతంత్ర్యోద్యమ కారుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని క్షత్రియ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఇక్కడి ఉషా ముళ్లపూడి కమాన్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంబశివరావు, క్షత్రియ యూత్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

❖ అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మియాపూర్ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజునగర్‌లో ఆయన విగ్రహానికి బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, రామకృష్ణరాజు, పవన్, దుర్గరాజు, వర్మ, నరేందర్, సాయి పాల్గొన్నారు.

❖ దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్‌లోని అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం వద్ద అల్లూరి అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.ఆర్.ఎస్ రాజు, గోపాలకృష్ణంరాజు, వెంకటపతి రాజు, అల్లూరి అభిమానులు, జాతీయవాదులు పాల్గొన్నారు.

❖ జీడిమెట్ల : అల్లూరి సీతారామరాజు శతవర్ధంతిని సూరారం కాలనీ తెలుగుతల్లినగర్‌లో ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సత్తిబాబు, తాతాజీ, నాగరాజు, నర్సింహ, వాసు తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్యకర్తలతో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు సమావేశం

దుండిగల్, మే 7: దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నేతలతో బుధవారం ఉదయం శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ రాజు కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్సీ కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, మల్కాజిగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్‌ఎస్ కుటుంబసభ్యులందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసిన ఏఆర్‌వో

మియాపూర్, మే 7: చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఏఆర్‌వో, జడ్పీ స్నేహ శబరీష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు ముందస్తుగా నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పికెట్‌లో ఉన్న కేంద్రీయ విద్యాలయంలో ఏఆర్‌వో స్నేహ శబరీష్ మంగళవారం తన పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉండాలి

జనరల్ అబ్జర్వర్ ప్రియాంక శుక్లా

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రియాంక శుక్లా

బాలానగర్ , మే 7: పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉండాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్‌గా నియమితులైన ప్రియాంక శుక్లా అన్నారు. మంగళవారం కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ ఆడిటోరియం హాల్‌లో మైక్రో అబ్జర్వర్లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమెతోపాటు ఏఆర్‌వో 046 కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ సెగ్మెంట్‌ల సెక్టోరల్ అధికారులందరూ పోలింగ్‌కు ముందురోజు, పోలింగ్ రోజు విధులను పరిశీలించాలని సూచించారు. తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని ఏఎంఎఫ్, బీఎంఎఫ్ మరుగుదొడ్లు, ర్యాంపులను ధ్రువీకరించాలని తెలిపారు. సెక్టోరల్ అధికారుల హ్యాండ్‌బుక్స్, విధులను పరిశీలించాలని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు ఇంటి ఓటింగ్ బృందాలకు తోడుగా ఉంటారని సూచించారు. ఏఎన్‌టీయూలో పీవోఎస్, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్ల కోసం ఓట్ ఫెసిలిటేషన్ సెంటర్ నడుస్తుందని తెలిపారు. తద్వారా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని సూచించారు.

పర్యావరణ హితునికి అభినందన

రవీందర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

జీడిమెట్ల, మే 7: పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న కోల రవీందర్ కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. నీటి సంరక్షణ, చెట్ల పెంపకం, ఈత నేర్చుకోవడం అంశాలపై ఆయన స్థానికులకు అవగాహన కల్పించడంతోపాటు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తుంటారు. సూరారం కాలనీలో మంగళవారం ఆయన కార్యక్రమం నిర్వహిస్తుండగా.. ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బీఆర్‌ఎస్ నాయకులు ఎదురయ్యారు. దీంతో ఆయన వద్దకు వెళ్లి అభినందించి సన్మానించారు. నీటి పొదుపు, ఇంకుడుగుంత అవసరాన్ని ఆయన అక్కడి వారికి వివరించారు.

కూకట్‌పల్లిలో భారీ వర్షం

విరిగిన చెట్లకొమ్మలు

వేసవి కాలంలో మండుటెండలుండగా మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా భారీ వర్షం నమోదైంది. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, మూసాపేట, బాలానగర్‌లలో. భారీ వర్షాలు కురవడంతో కేపీహెచ్‌బీకాలనీ ఆర్‌టీవో కార్యాలయం వద్ద చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుపై పడ్డాయి. దీంతో ప్రయాణికులకు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. **– బాలానగర్, మే 7**



ఘనంగా శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



శ్రీమదలర్మేల్‌మంగా పద్మావతీ సమేత శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి వార్ల ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం నుంచి శనివారం వరకు శ్రీవార్ల ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుపుటకు నిర్ణయించినట్లు శ్రీమాన్ కోసూరి రామకృష్ణామాచార్యులు పేర్కొన్నారు. మంగళవారం సుప్రభాతసేవ, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పరిషత్, దక్షిణ, దీక్షాధారణ, అఖండ దీపారాధన, మృత్యంగ్రహణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, లోక కళ్యాణార్థం, శ్రీరాజశ్యామల హోమం, తీర్థ ప్రసాద గోష్టి తదితర పూజలు వైభవోపేతంగా నిర్వహించారు. **– బాలానగర్, మే 7**

PUBLIC NOTICE

Notice is hereby given to the Public by and on behalf our client **Sri. SEETHAM SETTY MANOJ S/o. Late. S. MALYADRI** is title holder of open land located in Survey No. 57, 75 and 76 to an extent of 150.00 Sq. Yards or 1254 Sq. Mts in Plot No. 235 of Quthbullapur Municipality Mandal Quthbullapur, Medchal - Malkajigiri District that the general public are hereby informed that our client who lost the original document of the above said land and other documents, while traveling from Shapurnagar to Chintal in auto on 23.04.2024, If anybody found the above said documents please inform to my client.

Sd/- **SUSHIL KUMAR PANDEY**
(Ex-Army), Advocate
Subhash Nagar, Pipeline Road,
Quthbullapur, Hyderabad- 500055
Cell: 90000 10343